నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
మంగళవారం | 04 నవంబరు 2025
పేజీలు 8





కార్తీక రెండో సోమవారం భక్తులతో
కిటకిటలాడిన శ్రీశైలం
పాతాళగంగలో పుణ్యస్నానాలు
కనుల పండువగా లక్ష దీపోత్సవం,పుష్కరిణి హారతి







## లక్ష దీపోత్సవం..
# భక్తకోటి పరవశం





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రం కార్తీక శోభితం గా మారింది.భక్తుల శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కార్తీక మాసం రెండో సోమ వారం శ్రీశైలానికి భక్తులు పోటెత్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే గాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వేలాది గా తరలివచ్చారు.వేకువజామునే పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి,మల్లన్న దర్శనానికిబారులుతీరారు.లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతిని కనులారా వీక్షించి తరిం చారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు వేకువజామునే ఆల యాన్ని తెరిచి దర్శనాలకు అనుమతిచ్చారు. ఉచిత,శీఘ్ర,అతి శీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శిం చుకున్నారు.ఆలయంముందు భాగంలోని గంగాధర మండపం వద్ద,ఆలయ ఉత్తర(శివ)మాడ మిగతా 2లో



ఓంకార నామంతో ప్రజ్వరిల్లిన
## మహానంది క్షేత్రం

- భక్తిశ్రద్ధలతో సామూహిక అభిషేకాలు,కేదారేశ్వరస్వామి నోములు
- కన్నుల పండువగా జలహారతి

2లో



జలహారతులు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు తప్పని
## బస్సు కష్టాలు



ఆటోలో పాఠశాలకు వెళ్లుతున్న విద్యార్థులు

**సంజామలమేజర్,న్యూస్:** నంద్యాల జిల్లా సంజామల మండలంముదిగేడు, ఎగ్గోని, ముచ్చలపురి, కొత్తపేట స్కూలు విద్యార్థులు ఆయా గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిగతా 2లో

- పాఠశాలకు వెళ్లేందుకు వాహనాల కోసం రోడ్డు పై పడిగాపులు కాస్తున్న విద్యార్థులు
- దొరికిన ఆటోల్లో విద్యార్థులు పాఠశాలకు వెళ్లుతున్న వైనం

పోలీస్ విచారణలో
## నీళ్లు నమిలిన శ్యామల

- డిఎస్పీ ముందు విచారణకు హాజరైన వైసీపీ నాయకులు




2లో

విలేకర్లతో మాట్లాడుతున్న ఆరె శ్యామల

## బస్సు ప్రమాద ఘటన పై కేంద్ర బృందం విచారణ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

## ప్రభుత్వాసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** నగరంలోని ఓ పోలీస్ స్టేషన్‌లో అమ్మాయి మిస్సింగ్ కేసు నమోదు కాగా అనుమానస్ప దంగా శనివారం కోటేశ్వరరావు అనే యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని చితకబా దారు. దీంతో మనస్థాపానికి గురైన కోటేశ్వరరావు (21) ఆదివారం పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వివరాల్లోకి వెళ్లితే.. గత నెల నగరంలోని ఓ స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మాయి ఇంటి నుండి ప్రియుడితో వెళ్లి పోయింది.అయితే తల్లిదండ్రులు తమ కూతురు కనబడడం లేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కొరివిపాడు మిగతా 2లో



మృతి చెందిన కోటేశ్వరరావు

**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన (సవరణ)**
**15/9/2025, 10/10/2025 తేదీలలో**
**ప్రజాశక్తి మరియు సూర్య పత్రికలలో వెలువడిన ఉద్యోగ ప్రకటనకులకు సవరణ ప్రకటన**

నంద్యాల జిల్లా 220KV సబ్ స్టేషన్, బేతంచెర్ల మరియు Malyala, 220 KV CBD Gang, శ్రీశైలం, AP Transco నందు పొరుగుసేవ పద్ధతిలో పనిచేయుటకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కావలెను.
High skilled qualification:- Diploma (E.E.E), CBD Gang:5th Class, Skilled : I.T.I Electricals, age - 18to35, Diploma and ITI వారికి, CBD Gang: Age 18 to 45, OC లకు 60% మార్కులు, BC, SC, ST లకు 50% మార్కులు కలిగి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెరిట్‌ద్వారా తీసుకొనబడును. పైన తెలిపిన చోట్ల కేవలం అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే నియమించబడును. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని మార్పు చేయుటకు గాని పూర్తిగా రద్దు చేయుటకు గానీ కాంట్రాక్టర్‌కు పూర్తి అధికారం ఉండును. అభ్యర్థులు వారి బయోడేటా, ధృవీకరించిన విద్యార్హత పత్రములతో మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఇతర ధృవ పత్రముల వలన జతచేసి కవర్ పైన ఉద్యోగం పేరు వ్రాసి సీల్డు కవరు ద్వారా క్రింద తెలిపిన అడ్రసుకు పంపవలెను స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ROR- Points
220KV SS, బేతంచెర్ల High Skilled, 1.BC-B (W), 2.OC (w), 3.OC, 4.SC. Skilled 1.OC, 2.SC (W), 3.OC, 4. BC-B (W)
220KV SS, Malyala I.T.I 1.OC (W),
CBD Gang, శ్రీశైలం, High Skilled 1.BC (D), 2. OC
CBD Gang వారు 220KV, 132 KV Towers ఎక్కు సామర్థ్యం ఉండాలి. మీ యొక్క ధరఖాస్తులు 17.11.2025 సాయంత్రం 5 గంటల లోపు ఈ క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.
The circle inspector, A.P.T.S Office of the SE/operation) A.P.S.P.D.C.L/Kurnool-518003.AP.
సం/- ఎస్. లక్ష్మిరెడ్డి, కాంట్రాక్టర్, సెల్ : 9963511234

# లక్ష దీపోత్సవం..భక్తకోటి పరవశం

(మొదటి పేజి తరువాయి)

వీధిలో ప్రత్యేకంగా ఏర్పా టుచేసిన దీపారాధనలో పలువురు భక్తులు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

**కనుల పండువగా లక్ష దీపోత్సవం,పుష్కరిణి హారతి :** లోక కల్యాణం కోసం పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం,పుష్కరిణి హారతి నిర్వహించారు. లక్ష పోత్సవంలో భాగంగా పుష్కరిణి ప్రాంగణమంతా లక్ష దీపాలను ఏర్పాటు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధ లతో దీపాలను వెలిగించారు. సాయంత్రం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్కరిణి వద్దకు ఆశీనులు చేసి అర్చకులు, వేద పండితులు విశేషంగా పూజాదికాలు నిర్వహించారు. ఆనంతరం స్వామి అమ్మవార్లకు,పుష్కరిణికి దశవిధ హారతులను శాస్త్రోక్తంగా సమర్పించారు. భక్తులు హారతులను కన్నులారా తిలకించి శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించి నేత్రానందభరితుల య్యారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓలు జునైద్,పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తప్పని బస్సు కష్టాలు

(మొదటి పేజి తరువాయి)


రోడ్డుపై నిలబడిన ఉన్న విద్యార్థులు

నిత్యం బస్సు కోసం ఎదురు చూస్తూసమయానికి రాకపోవడం వలన ఇతర ప్రవేటు వాహనాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై వెళ్లి వదిలి పెట్టి మళ్లీ సాయంత్రం తీసుకెలుతున్నారు. సంజామల హైస్కూలులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బస్సు రాకపోవడం వలన స్కూలు విద్యార్థులు వెనుతిరిగి ఇంటికి వస్తున్నారు. క్లాసులు మిస్ అవుతున్నామని అలాగే ఆప్‌సెంట్ పడుతుందని విద్యార్థులు చాలా బాధపడుతున్నారు. అవుకు, తిమ్మనాయునిపేట, తాడిపత్రి, అనంతపురం, తాడిపత్రి, అవుకు, బెంగులూరు, ముదిగేడు మీదుగా వెళ్లే అతి ముఖ్యమైన రహదారి అయినా కూడా బస్సు సౌకర్యం లేదు. విద్యార్థులు పాఠశాలకు రావడానికి పెద్ద సమస్యగా మారింది. బస్సు లేకపోవడంతో పాఠశాల వదిలిపెట్టిన సమయంలో విద్యార్థులు రోడ్డుకు ఇరువైపుల గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా ఆయా కోవెలకుంట్ల డిపో మేనేజర్లు స్పందించి వెంటనే ప్రధాన రోడ్డులకు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యం విద్యార్థులకు కల్పించాలని వేడుకుంటున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులందరూ బస్‌పాసులు ఉన్నా కూడా ఆటో బాడుగ కట్టి స్కూలుకు వెలుతున్నారు. మా యొక్క తల్లిదండ్రులు ఒక రోజు బస్సు లేకపోవడం వలన ఆటో కూడా రాకపోవడం వలన ఇంటికి వచ్చేసరికి రాత్రి సమయం అవుతుంది. ఇంటి దగ్గర మా తల్లిదండ్రులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దయచేసి కోవెలకుంట్ల డిపో మేనేజర్ మాకు తగిన బస్సు సౌకర్యం కల్పించాలంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బస్సు ప్రమాద ఘటనపై కేంద్ర బృందం విచారణ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 24వ తేదీన జరిగిన బస్సు ప్రమాద ఘటనపై కేంద్ర బృందం నలుగురు సభ్యుల బృందం విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా సోమవారం ఉదయం బస్సు ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి కేంద్ర బృందం సభ్యులు సేవ్ లైఫ్ ఫౌండేషన్ మేనేజర్ డాక్టర్ మల్లికార్జున పాటిల్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ వివేక్ బూసే, సీనియర్ అసోసియేట్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు చిరాగ్ కటిగర్, అసోసియేట్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు భరత్ కచ్చావహాలు చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటన స్థలంలో కొన్ని ఆధారాల ఆనవాళ్లను సేకరించి బస్సును పరిశీలించారు. ఈ విషయమై పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్య, ఉలిందకొండ ఎస్‌ఐలను ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం రిపోర్టులు, మృతిచెందిన వారి పూర్తి వివరాలను డిఎస్పీ ద్వారా సేకరించారు. ఈ బృందం ఈ నెల 5వ తేదీ వరకు కర్నూలులోనే ఉండి పూర్తి సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తుండడంతో వారికి 5వ తేదీ వరకు కర్నూలులోనే వసతి ఏర్పాటు చేశారు. వారి వెంట నాగలాపురం ఎస్‌ఐ, కర్నూలు రూరల్ పోలీసులు ఉన్నారు.

# పోలీస్ విచారణలో నీళ్లు నమిలిన శ్యామల


విచారణకు ముందు ఎస్‌వి మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** గత నెల 24వ తేదీన జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనలో 19 మంది మరణించిన విషయం పాఠకులకు విధితమే. ఈ ఘటన పై తాలుక పోలీస్ స్టేషన్‌లో వైసిపి నాయ కులు, సోషల్ మీడియా, యూట్యూబ్, ఎక్స్, చానళ్లలో పోస్టులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్న నెపంతో 27మందిపై కేసులు నమోదు చేసి నోటీసులు అందచేశారు. అయితే ఈ విషయంపై పోలీసులు వివరణ కోరినందుకు సోమవారం ఏ1 సివి రెడ్డి, ఏ3 ఆరె శ్యామల, ఏ17 నాగార్జున రెడ్డి, ఏ18 వెంకటరెడ్డిలను విచారించారు. కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ అడిగిన ప్రశ్నలకు ఏ3 ఆరెశ్యామల ఉక్కిరిబిక్కిరై నీళ్లు నమి లినట్లు సమాచారం. పోలీసులు తమ విచారణలో 65ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదంపై నాకు ఎలాంటి అవగాహన లేదని, నేను ప్రమాదం చూడలేదు..బస్సు డ్రైవర్‌తో మాట్లాడలేదు..మద్యం తాగిన బైకర్‌తో మాట్లాడలేదని..పార్టీ ఆదేశాల మేరకు వాళ్లు చెప్పింది మాత్రమే మాట్లాడానని శ్యామల డిఎస్పీకి వివరించారు.

**కూటమి ప్రభుత్వంలో వైసిపి నాయకులపై అక్రమ కేసులు .. వైసిపి నాయకులు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వైసిపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆరె శ్యామల, రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి, సివి రెడ్డిలు అన్నారు. సోమవారం వైసిపి జిల్లా అధ్యక్షులు, కర్నూలు ఇంచార్జ్ ఎస్‌వి మోహన్ రెడ్డిని ఆయన స్వగృహంలో వారు మర్యాద పూర్వకంగా కలిసి ఈ అక్రమ కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్‌వి మోహన్‌రెడ్డి, స్థానిక వైసిపి నాయకులతో కలిసి డిఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. న్యాయం చేయలేని పక్షంలో కోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామని అక్రమ కేసులకు భయపడేది లేదని వైసిపి నాయకులు అన్నారు.

# ప్రభుత్వాసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత

(మొదటి పేజి తరువాయి)

గ్రామానికి చెందిన కోటేశ్వరరావు అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. కోటేశ్వర రావు కేశవ్ అనే మెకానిక్ వద్ద మెకానిక్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే అమ్మాయిని తీసుకెళ్లిన వ్యక్తితో కోటేశ్వరరావు నిత్యం మాట్లాడుతున్నాడన్న సమాచారంతో అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా విచారణకు హాజరైన కోటేశ్వరరావు అతనిని పోలీసులు వేధించారని కొట్టారని మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుఉటంబ సభ్యులు అతనిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే కోలుకోలేక సోమవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోటేశ్వరరావు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు, అభిమానులు భారీఎత్తున తరలిరావడంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో కర్నూలు డిఎస్పీ, అన్ని పోలీస్‌స్టేషన్ల సిఐలు, ఎస్‌ఐలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని శవాన్ని మార్చురికి తరలించారు. పోలీసులు అతనిని మేము కొట్టలేదని కేవలం విచారణ చేశామని కుటుంబ సభ్యులకు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. డిఎస్పీ, సిఐలు సమస్యను పరిష్కరించే దిశగా మృతుడి బంధువులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

కౌలు రైతులకు పెట్టుబడి సాయం

# వెంటనే అందజేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే అందజేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మార్క్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షుడు సోమన్న, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు. మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఇవ్వాలని అన్నారు. 2011 కౌలు చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు.

# ఓంకార నామంతో ప్రజ్వరిల్లిన మహానంది క్షేత్రం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రం రెండవ కార్తీక సోమవారం రోజున ఓంకార నామంతో ప్రజ్వరిల్లింది. అశేష భక్తజన వాహినితో క్షేత్ర పరిసర ప్రాంతాలు కళకళలాడాయి. కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని వేలాదిగా తరలి వచ్చిన భక్తులు, ఆలయంలోని పుష్కరిణిలలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆలయ పర్యవేక్షణ చేశారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

**అభిషేకాలు, నోములు :** మహానంది పుణ్య క్షేత్రంలో వందలాది మంది భక్తులు కేదారేశ్వర స్వామి నోములను నోచుకున్నారు. అభిషేకాలను అధిక సంఖ్యలో నిర్వహించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలోని అలంకార మండపంలో వేదపండితులు రవిశంకర అవధాని వేద మంత్రాలతో సామూహిక అభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక నూతన యాగశాల వద్ద కేదారేశ్వరస్వామి నోములకు ప్రత్యేక ఏర్పాటు చేసి సామూహికంగా నిర్వహించారు. అలాగే ఆలయంలోని పరిసర ప్రాంతాలలో మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తులు, మహిళలు ఆలయంలోని పుష్కరిణిల వద్ద, శివ పార్వతుల విగ్రహాల వద్ద, నాగులకట్ట, నందీస్థూపాల వద్ద కార్తీక దీపాలను వెలిగిస్తూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

**వైభవంగా జలహారతి :** మహానంది పుణ్య క్షేత్రంలో పుష్కరిణిల వద్ద జలహారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రెండవ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ చండూరి రవిశంకర అవధాని వేదమంత్రాలతో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డిచే గంగా దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదమంత్రాలతో జలహారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తులకు కన్నుల పండువగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఈ జలహారతులను తిలకిస్తూ భక్తి పారవశ్యంతో ఓంకార నామ స్మరణలు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రామకృష్ణా విద్యాసంస్థల అధినేత జి.రామకృష్ణారెడ్డి, ఏఈవో మధు, తదితరులు పాల్గొన్నారు.


సామూహిక అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం


దర్శనానికి బారులు తీరిన భక్తులు


కేదారేశ్వర స్వామి నోములు నోచుకుంటున్న దృశ్యం

సూర్య



# మహిళల జట్టు ప్రపంచ కప్ విజేతలకు అభినందనలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** భారత మహిళల జట్టు ప్రపంచ కప్ విజేతగా నిలవడం మరియు ఎల్విఎం 3 బాహుబలి రాకెట్ విజయవంతం అయిన సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ లోని ప్రజ్ఞ హైస్కూల్ డైరెక్టర్ హేమలత రెడ్డి సహకారంతో ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు ,ప్రధానోపాధ్యాయులు డిఎం భాష, టీ ఇమ్రాన్ భాష, రాజు, ఫాతిమా బేగం, వరలక్ష్మి, ప్రత్యూష, కాశీం, సద్దాం ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందంతో కలిసి ప్రజ్ఞ స్కూల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు జాతీయ జెండాలతో జయహో ఇస్రో, జయహో భారత్, భారత నారీ జయహో, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాషా మాట్లాడుతూ బాహుబలి రాకెట్ గా పేరుపొందిన ఎల్విఎం 3 బరువు గల ఉపగ్రహ ప్రయోగం నింగిలోకి దూసుకెళ్లి విజయవంతం కావడం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కు ఇస్రో శాస్త్రవేత్తలకు వందనం



ర్యాలీ చేస్తున్న దృశ్యం

అభివందనం వారి కృషి మహోన్నతమైనది అన్నారు. నారీశక్తి జాగృతి భారతజాతికి ప్రగతి స్ఫూర్తిగా మహిళల వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత జట్టు దక్షిణాఫ్రికా పై హర్మన్ ప్రీత్ సేన సాధించిన అత్యద్భుత విజయానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యంగా మన తెలుగుజాతి అమ్మాయి మన ప్రాంతమైన కడపకు చెందిన తెలుగు అమ్మాయి చరని శ్రీ కీలక వికెట్ తీసి విజయంలో ప్రముఖంగా నిలిచినందుకు ప్రత్యేక అభివందనలు అపుస్మా ఆళ్లగడ్డ యూనిట్ తరపున తెలుపుకుంటున్నామన్నారు.

# మూత్రం లీకేజీ నయం చేసిన కిమ్స్ వైద్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గర్భాశయంలో ఫైబ్రాయిడ్ ఏర్పడడంతో పాతికేళ్ల వయసులో బేతచెర్లకు చెందిన ఓ యువతికి హిస్టరెక్టమీ శస్త్రచికిత్స చేశామని అయితే ఆమెకు తరచూ మూత్రం లీక్ అవ్వడం మొదలైందని దీంతో ఆమె రెండు నెలలుగా తీవ్ర ఇబ్బంది పడిందని ఎట్టకేలకు రెండు నెలల తర్వాత కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో యురాలజీ


వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు మనోజ్ కుమార్

విభాగాధిపతి డాక్టర్ వై మనోజ్‌కుమార్ ఆమెకు ఒక సంక్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి పూర్తి ఊరట కల్పించారు. వెసికో వెజైనల్ ఫిస్టులా అనేది మహిళల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసే సమస్య అని ఇది కేవలం శారీరక సమస్య కాదని, సామాజిక అవరోధం కూడా అని వైద్యులు తెలిపారు. సమయానికి గుర్తించి సరైన చికిత్స చేస్తే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ రోగి మళ్లీ సాధారణ జీవితానికి రావడం మా మొత్తం బృందానికి గొప్ప సంతృప్తినిచ్చిందని వైద్యుడు వై మనోజ్ కుమార్ తెలిపారు.

# శ్రీ గురజాల రామలింగేశ్వర ఆలయంకు మహర్దశ తీసుకువస్తా

★ఎమ్మెల్యే బివి గురజాలలో పర్యటనలో హామీ
★దేవాదాయశాఖ అధికారులతో సమీక్ష

**నందవరం , మేజర్‌న్యూస్ :** పావన తుంగ భద్ర తీరాన రెండు యుగాలకు సంబందించిన మహోన్నత చరిత్ర కలిగిన గురజాల శ్రీ రామలింగేవ్వర ఆలయనికి కూటమి పాలనలో మహర్ధవ కలిపిస్తాం అంటూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి పేర్కోన్నారు. సోమవారం నందవరం మండల పరిధిలో గురజాల గ్రామంలో పర్యటించారు. కార్తీక మాసం రెండవ సోమవారం కావున శ్రీ రామ చంద్రుడు తన స్వహస్తాలతో ప్రతిష్టించిన ఇసుక లింగానికి ప్రత్యేక పూజలు , అభిషేకం చేపట్టారు. అనంతరం దేవాదాయ శాక అధికారులతో సమావేవం నిర్వహించారు. ఆలయంలో నెలకున్న సమస్యలు


ఆలయంలో పూజలు చేపడుతున్న బివి

తెలుసుకున్న ఆయన త్రేతా, ద్వాపర లనే రెండు యుగాల చరిత్ర ఉన్న ఈ అలయ చరిత్రలను , విశిష్టతను తెలుపు విదంగా బోర్డులు ఏర్పాటు చేయిద్దాం అన్నారు. అలాగే ఆలయంలో గోపురాలు పుణః నిర్మాణం , ప్రహారిగోడలు, ముఖద్వారం ఏర్పాటు చేయిద్దాం అన్నారు. ఆలయనికి రూపురేఖలు మార్చే విదంగా రంగుల కల, కొత్త హంగులతో భక్తులకు అహల్లాదాన్ని


దేవాదయవాఖ అధికారులతో సమీక్ష

కలిగించేలా చర్యలు చేపట్టాని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేవించారు. ఇందుకు తగ్గ నిధులు రాబట్టడం జరుగుతుంద న్నారు. ఆయనతోపాటు మండల పార్టీ కన్వీనర్ మాచాపురం కాశీంవలి, నాగలదిన్నె మాజీ సర్పంచ్ డాక్టర్ ఈరన్న, మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగలదిన్నె కరణం సుధీర్, దేవాదాయశాఖ ఈఓ రాంప్రసాద్, రాజేష్ రెడ్డి, జి శివారెడ్డి,అయ్యపురెడ్డి, పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ నీలకంఠేశ్వర ఆలయ కలశ ప్రతిష్ఠ

★గౌరిదేవి విగ్రహ ప్రతిష్టాపన ★శ్రీ పెద్దమ్మ ఆలయంలో శ్రీ చక్ర ప్రతిష్టాపన


నూతనంగా ప్రతిష్ట చేసిన కలశం

**నందవరం, మేజర్‌న్యూస్ :** నందవరం మండలం నాగులదిన్నె గ్రామంలో వెలసిన శ్రీ నీలకంఠేశ్వర ఆలయ నూతనంగా నిర్మించిన శిఖరంపై కలశప్రతిష్టాపన వైభవంగా చేపట్టారు. మూడురోజులగా ఆలయ ఆవరణలో యాగాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలతో తుంగభద్రతీరం పావనం అయ్యింది. సోమవారం ఉదయం కలశ ప్రతిష్టాపన గావించారు. ఆలయంలో గౌరిదేవి విగ్రహం ప్రతిష్టాపన చేపట్టారు. అలాగే శ్రీ మాతా పెద్దమ్మ దేవాలయంలో శ్రీచక్రం ప్రతిష్టాసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నక్కలమిట్ట శ్రీనివాసులు , లింగమూర్తి, రాంమూర్తి, బుగడి ఈరన్న, మీసాల మల్లేష్ , కరె రమేష్, బికె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీలలో ఎల్ కె ఆర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల లయన్స్ క్లబ్ నిర్వహించిన చెస్ పోటీలలో ఎల్ కె ఆర్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపారు. ఇటీవల నంద్యాల లయన్స్ క్లబ్ నిర్వహించిన చెస్ పోటీలలో రెండవ తరగతి చదువుతున్న అండర్ సెవెన్‌లో సుప్రభాస్ ప్రధమ స్థానం, మూడో తరగతి చదువుతున్న అండర్ సెవెన్ లో ఆనంద్ తృతీయ స్థానం, అండర్ 11



చెస్ పోటీలో ఆరవ తరగతి చదువుతున్న కార్తికేయ రెడ్డి ప్రథమ స్థానం ప్రథమ స్థానం ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు విద్యార్థులనుఅభినందించారు.

# పాఠశాలకు భూమి పూజ చేసిన బి.సి దంపతులు

**– స్వగ్రామంలో ఉన్నత పాఠశాల నిర్మాణం**


భూమి పూజ చేస్తున్న మంత్రి బి.సి దంపతులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి స్వగ్రామమైన యనకండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారంనాడు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు భూమి పూజ చేశారు. దాదాపుగా 1.90కోట్లు వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. 40 లక్షలతో గ్రామంలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజిలను మంత్రి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. యనకండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో స్కిల్ కాంపిటీషన్

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఒకేషనల్‌కు సంబంధించిన స్కిల్ కాంపిటీషన్స్ ఒకేషనల్ ట్రైనర్స్ అప్సర్ బాష, రామ్మోహన్ ఆధ్వర్యంలో స్కూల్ లెవెల్‌లో నిర్వహించినట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ శివశంకర్ తెలిపారు. విద్యార్థులు వివిధ ప్రయోగాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అంతేకాక వాటి విధి విధానాలను గురించి అధ్యాపకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు కె. గుర్రప్ప, ప్రియాంక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



స్కిల్ కాంపిటీషన్‌లో పాల్గొన్న విద్యార్థులు

# పిజిఆర్ఎస్ కు నాలుగు దరఖాస్తులు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో తాశీల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి నాలుగు దరఖాస్తులు అందయని తాశీల్దార్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కోసం పిజిఆర్ఎస్‌కార్యక్రమం ద్వారా తహశీల్దార్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజలు పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయాలని,అలాగే ఆన్లైన్ సమస్యలు,జాయింట్ ఎల్పియంలను తొలగించాలని అందుకు నాలుగు దరఖాస్తులు వచ్చాయని వాటిని నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామని తాశీల్దార్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు.మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ మరియు వివిధ శాఖల అధికారులు,వీఆర్వోలు పాల్గొన్నారు.



# ఘనంగా బాల ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ఠ

**-గుడి నిర్మాణానికి సరిత బజారు యాదవ్ దంపతులు రూ.50 లక్షలు విరాళం**
**-హాజరైన గౌరు, మాండ్ర ,ఎమ్మెల్యే గిత్త , రఘురామయ్య దంపతులు**

**మిడుతూరు మేజర్ న్యూస్:** మిడుతూరుమండలంలోని చేరుకుచెర్ల గ్రామం వద్దగత మూడు రోజుల నుండి గ్రామంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా సోమవారం రోజున అగ్నిహెూమాలు, జలాభిషేకాలు, వేదపండితుల, మంత్రోచ్ఛరణల మధ్య బాలాంజనేయ స్వామి వైభోగంగా కొలువుదీరారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో విగ్ర ప్రతిష్టాపన కొరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా వేదపండితుల మధ్య ప్రత్యేక పూజలతో శ్రీరామ జయరామ జయజయరామ అంటూ, అంజనేయస్వామి నామస్మరణతో మారుమ్రోగాయి.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గౌరు వెంకట్ రెడ్డి

వేలాది మంది వీక్షిస్తుండగా స్వామి వారు పూలతో అందంగా అలంకరించబడి, అంగరంగ వైభవంగా కొలువుదీరారు. ఈవిగ్రహ ప్రతిష్టాపనకు ప్యాలకుర్తి గ్రామానికి చెందిన సుంకరి సరిత యాదవ్,బజారు యాదవ్ దంపతులు 50 లక్షల విరాళం ఇచ్చి, గ్రామస్తుల 30 లక్షలసహకారంతో గుడిని నిర్మించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగాతరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టకు వచ్చిన నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ గౌరువెంకట్ రెడ్డి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య హాజరై బాల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారినిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విగ్రహ ప్రతిష్టలు,ధ్వజస్తంభ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం దేవాలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమానికి బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాల్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, చెరుకుచర్ల రఘురామయ్య దంపతులు గుండం రమణారెడ్డి గుండం సర్వోత్తమ్ రెడ్డి, యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్ టిడిపి సీనియర్ నాయకుడు శివరామిరెడ్డి స్వామి రెడ్డి ,వెంకట్రామిరెడ్డి,యాదవ సంఘం నాయకులు యస్ మధు యాదవ్, జాల సురేష్ యాదవ్ ,రవి యాదవ్, జిల్లెల సురేశ్ యాదవ్ అభయాంజనేయస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, వేదపండితులు, ఆయా గ్రామాల నాయకులు,ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీమఠంలో తుంగాహారతి, లక్షదీపోత్సవం

**★కార్తీకపౌర్ణమి పర్వదినాన భక్తులకు శ్రీ మఠం ఆహ్వానం**


తుంగాహారతి చిత్రంలో పీఠాదిపతులు (ఫైల్)

**మంత్రాలయం, మేజర్‌న్యూస్ :** లురురాఘవేంద్రస్వాములు కొలువైన మంత్రాలయం పుణ్యక్షేత్రంలో కార్తీకపౌర్ణమి పర్వదినాన శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు వారిచే మంత్రలయం శ్రీ మఠం చెంతన ప్రవమిస్తున్న తుంగభద్ర నదిలో తుంగా హారతి ( పుణ్యనది హారతీ) కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్టు శ్రీ మఠం ఓ ప్రకటనలో తెలిపింది. సోమవారం విడుల చేసిన ప్రకటనలో వివరాలు ఈ నెల 5 వతేదిన కార్తీక పౌర్ణమి పురష్కరించుకుని శ్రీ ప్రహల్లాద రాజర ఉత్సవ నాయకత్వంలో తుంగామారతి పూర్తి అయిన పిదప శ్రీ మఠం ప్రాంగణంలో లక్షదీపోత్సవం కార్యక్రమం వైభవోపేతంగా నిర్వమిచడం జరుగుతుందన్నారు. గురురాయలు ఆశీస్సులు పొందుటకు పై తెలిపిన కార్యక్రమాల్లో శిష్య బృందం, భక్తులు అదికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అతిరుద్రహోమంలో ఎమ్మెల్యే బివి దంపతులు

**★విశ్వ శాంతియాగంలో మృత్యుంజయ హోమం, జ్యోతిర్లింగార్చన**


హోమంలో పాల్గొన్న బివి కుటుంబం,


మృత్యుంజయ హోమంలో భక్తులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** శ్రీకృష్ణకాలచక్రం 87వ విశ్వశాంతి హోమంలో హోమనిర్వాహకులు శ్రీ కృష్ణజ్యోతిస్వరూపానంద స్వామి చేతులమీదుగా నాలుగవరోజు అతిరుద్రహోమం చేపట్టారు. ఈ హోమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు చేపట్టారు. యాగశాల నుండి వేదపండితుల మంత్రోచ్చారణ మద్య మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఎమ్మిగనూరు ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నారో కావున ఇలాంటి విశ్వయాగంను తిలకించడం. అందులో పాల్గొనడం జరుగుతుందని బివి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణం అంతా వినిపిస్తున్న మంత్రఘోసతో పురవీదులన్నీ పులకించి పోవడమేకాక దుష్టశక్తులను పారద్రోలుతాయనే నమ్మకం కుదురుతుందన్నారు. పెద్ద ఎత్తున భక్తులు యాగశాలలో పాల్గొని మృత్యుంజయ హోమంలో పాల్గొన్నారు. సాయంత్రం వేద మండపంలో జ్యోతిర్లింగార్చన, రుద్రకార్చన కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు.

# అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మంత్రి బి.సి


చిల్డ్రన్స్‌తో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**సంజామలమేజర్,న్యూస్:** సంజామల మండల కేంద్రంలోని పెండేకంటి నగర్‌లో అంగన్‌వాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను రాష్ట రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. అంగన్‌వాడి, ప్రభుత్వ పాఠశాలలో 100శాతం విద్యార్థులు హాజరు ఉండేలా చూడాలని టీచర్లుకు సూచించారు. అంగన్‌వాడి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అగన్‌వాడి పాఠశాలలో 15 రోజుల్లో అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని మండల విద్యాశాఖ అధికారికి ఆదేశించారు.

# నాబార్డ్ సేవలు వినియోగించుకోండి..

**ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ వై.నాగేశ్వరరావుయాదవ్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** సొసైటి ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్‌మెంట్ స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ప్యాపిలి సింగిల్ విండో సొసైటీ సిఈఓ ప్రతాపరెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం ప్యాపిలి మండలంలోని పిఆర్.పల్లె గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్‌డిఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాలతో నాబార్డు సేవల ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాక్షరత ద్వారా భారత ప్రభుత్వం వారి సాంఘిక భద్రత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ బాధ్యత అప్పజెప్పడం జరిగిందన్నారు. కావున నాబార్డ్‌ద్వారా ప్రభుత్వాలు అందించే సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ రవీంద్ర, పిఆర్‌పల్లె నాయకులు, ఎంపిటిసి శ్రీరాములు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, రామాంజినేయులు, పల్లె జయరామిరెడ్డి, అల్లె శ్రీరామరెడ్డి, ప్యాపిలి మండల నాయకులు గొల్ల రామ్మోహన్, జక్కసానికుంట్ల మహేష్, పోతుదొడ్డి పుల్లారెడ్డి, రాంపురం నాగేశ్వరరావు, జక్కసానికుంట్ల ఆదిరెడ్డి, జానకిరాము, నాగేంద్ర, రాంపురం రమేష్, గుడిపాడు శంకర్, పిఆర్.పల్లె గ్రామ నాయకులు, రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేస్తుంది

**-పంట నష్టం జరిగిన రైతులను తక్షణమే ఆదుకోవాలి...**
**-టీడీపీ నేతలవి సిగ్గులేని చేష్టలు**
**-వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్:** ఆళ్లగడ్డ నియోజక వర్గంలో ఇటీవల తుఫాను భారీ వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరులసమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పంట నష్టం విషయాన్ని సీఎందృష్టికి తీసుకుని వెళ్లామని చెప్తున్నారు తప్ప.. రైతులకు ఇంతవరకు ఎలాంటి సహాయం అందలేదన్నారు. మార్క్ఫెడ్ ద్వారా తక్షణమే మద్దతు ధర ప్రకటించి మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కిషోర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మొక్కజొన్న మద్దతు ధర 2400 రూపాయలు ఉండేదని ప్రస్తుత తెదేపా ప్రభుత్వంలో మొక్కజొన్న రేటు 1700 ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పెద్దలు ఫోటో సెషన్స్ ఆపాలని రైతుల గురించి ఆలోచించాలని భూమా కిషోర్ రెడ్డి హితవు పలికారు. అలాగే ఆళ్లగడ్డ లో ఇసుక మాఫియా కు సంబంధించి ఇటీవల సోషల్ మీడియాలో భారీ స్థాయిలో దుమారం చెలరేగుతున్న పట్టించుకునే నాథుడు లేడని భూమా విమర్శించారు. ఒక ట్రాక్టర్కు వేలాది రూపాయలు చొప్పున టీడీపీ నేతలు వసూలు చేస్తున్నట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు ఇసుక మాఫియా విషయంపై సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో అక్కడ ఎమ్మెల్యే 10 వేలు దోచుకుంటున్నారని.. తాము మాత్రం 7 వేలే వసూలు చేస్తున్నామని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇసుకపై టిడిపి పేటెంట్‌రైట్స్ తీసుకుందాఅని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక ఉచితమన్నారు. ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. జమ్మలమడుగు రీచ్ నుండి ఆళ్లగడ్డకు ట్రాక్టర్లో ఇసుక తెచ్చుకుంటే 3000 రూపాయలు ఖర్చవుతుందని మరి ఇక్కడ 7000 రూపాయలు వసూలుచేస్తున్నారని ఆరోపించారు. మిగతా4000 రూపాయలు సొమ్ము ఎవరు జేబులోకి వెళ్తుందని ఆయన ప్రశ్నించారు. కల్తీ మద్యం తెదేపా వారు తయారు చేస్తే వైసిపివారిపైకేసులు పెట్టడం జరుగుతుందని అందులో భాగంగా జోగి రమేష్ ను అరెస్టు చేశారని తెదేపా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు. దిక్కుమాలిన రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన కోరారు .

# నంద్యాల జిల్లాలో 23వ భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

**ః- తితిదే ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్**


కరపత్రాలు విడుదల చేస్తున్న మల్లెల రాజశేఖర్ గౌడ్, ధార్మిక సంస్థల ప్రతినిధులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** గీతా జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హింధూ ధర్మ ప్రచార పరిషత్తు ఆద్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు ఈ నెల 23వ తేదీన నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని శ్రీసుధా విద్యాసంస్థలల్లో నిర్వహిస్తున్నట్లు తితిదే ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే భగవద్గీత నేర్పడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెరగడంతో పాటు మనోధైర్యం కూడా పెరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు ప్రతి ఇంట భగవద్గీత-ప్రతి నోటా భగవద్గీత అని సంకల్పించుకోవాలని అన్నారు. ఈ ఏడాది పోటీల విధి విధానాలు మూడు విభాగాలుగా నిర్వహించనున్నారని తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగము మొత్తం 27శ్లోకాలు, 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయము దైవాసుర సంపద్విభాగయోగము మొత్తం 24శ్లోకాలు, 18సం॥ల నుండి 45సం॥లలోపు వారికి నిత్యజీవితంలో భగవద్గీత-భావ విశ్లేషణ అనే అంశంపై ఈ పోటీలు కర్నూలు, నంద్యాల జిల్లాలకు విడివిడిగా పోటీలు నిర్వహించబడునని తెలిపారు. కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న పోటీల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రతి విభాగం నుండి విజేతలను గుర్తించి వారికి ప్రథమ బహుమతి రూ.1116లు, ద్వితీయ బహుమతి రూ.816లు, తృతీయ బహుమతి రూ.516లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డా. మల్లు వెంకటరెడ్డి, కళ్యాణ మండపం మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ప్రసాద్, విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, మద్దికుంట రాంభూపాల్ రెడ్డి, అవోపా నాగేశ్వరరావు, గోదాగోకులం బృందం, తరిగొండ వెంగమాంబ సేవా సమితి నీలిమ, యోగామాస్టర్ జయలక్ష్మి, శ్రీరామపట్టాభిషేక మహోత్సవ సమితి ప్రతినిధులతో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్లెల్సీ కింద రైతన్నలకు రెండో పంటకు నీరందించాలి

**◆జిల్లా కలెక్టర్ ను కలిసి త్వరలో రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళుతా..**
**◆డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న నరవ రమాకాంత్ రెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతన్నలను ఆదుకునేందుకు ఎల్లెల్సీ కాలువ కింద రెండో పంటకు నీరు అందించాలి' అని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారంఆదోనిలోజరిగిన తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగభద్ర ప్రాజెక్టుకు గేట్లు నిర్మాణ పనుల కోసం డిసెంబర్ నెలాఖరుకు నీరు ఆపేస్తామని టీబీ డ్యాం అధికారులు ప్రకటించడం సరైంది కాదన్నారు. గేట్ల నిర్మాణానికి మూడు నెలల సమయం కావాలని అధికారులు కోరుతున్నారు. అయితే రైతుల పంటలను దృష్టిలో పెట్టుకుని నరవ రమాకాంత్ రెడ్డి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. మార్చి నెల ఆఖరి వరకు నీరు ఇవ్వాలని కోరారు. ఆ తర్వాత ఖరీఫ్ పంటకు కొంత ఆలస్యంగా ఆగష్టు నెలలో నీరు వదిలినా పర్వాలేదని తెలిపారు. ఎల్లెల్సీకి నీరు వదలడం ద్వారా రైతుల సాగునీటికే కాకుండా త్రాగునీటి అవసరాలు కూడా తీరుతాయన్నారు. అంతే కాకుండా ఈ ప్రాంత ప్రజలు వలసలు వెళ్లకుండా నివారించవచ్చని సూచించారు. ఇదే విషయమై మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలుస్తానని, త్వరలో రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి మార్చి నెల ఆఖరి వరకు సాగునీరు పారించి రైతన్నలను ఆదుకోవాల్సిందిగా కోరుతామని నరవ రమాకాంత్ రెడ్డి తెలిపారు. అనంతరం రైతులు రెండో పంటను వేసుకునేందుకు మార్చి నెలాఖరి వరకు ఎల్లెల్సీ కింద నీరు అందించాలని వారు తీర్మానం చేశారు.

# కాపు, బలిజ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని నియోజకవర్గ కాపు, బలిజ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో సంఘం మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ఆదిశేషు, కడిమెట్ల ఈరన్న, చంద్రశేఖర్, న్యాయవాది లోకేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దశరథ రాముడు, ప్రధాన కార్యదర్శిగా కడిమెట్ల రామకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా నెల్లిబండ రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా బండి తిమ్మప్ప, గుండా మోహన్, నామలి వీరేష్, మీసేవ నవీన్, ఆనంద్ బాబు, జాయింట్ కార్యదర్శులుగా హెచ్.ఎస్.నాగరాజు, బండి రవి, ప్రసాద్, బండి చంద్రశేఖర్, ఆనంద్, యూత్ ప్రెసిడెంట్‌గా వీర్రాజు, ప్రదాన కార్యదర్శిగా నాగార్జున, తదితరులను ఎన్నుకున్నారు.

# నోబెల్ బహుమతులు-2025



**ప్రపంచంలో అత్యున్నత పురస్కారాలుగా భావించే నోబెల్ బహుమతులను స్వీడిష్ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం 1901లో ప్రారంభించారు. నోబెల్ బహుమతి అనేది వివిధ రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం అందించే ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం. ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామాతో 1895లో దీన్ని స్థాపించారు. తొలుత ఈ బహుమతి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్యం, సాహిత్యం, శాంతి రంగాలలో మానవాళికి గణనీయమైన కృషి చేసిన వారికి ఇచ్చేవారు. 1969 నుంచీ ఆర్థిక శాస్త్రంలో కూడా బహుకరిస్తున్నారు. ఈ బహుమతులను నోబెల్ జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి అయిన డిసెంబరు 10న ప్రదానం చేస్తారు. 2025 నోబెల్ బహుమతుల వివరాలు తెలుసుకుందాం...**

### నోబెల్ బహుమతులు - చరిత్ర

ప్రముఖ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరిట 1901 నుంచి ఈ పురస్కారాలను అందిస్తున్నారు. స్వీడన్‌కు చెందిన ఆల్ఫ్రెడ్ నోబెల్ శాస్త్రవేత్తగానే కాకుండా ఆయుధ వ్యాపారిగా, రచయితగానూ గుర్తింపు పొందారు. డైనమెట్‌ను కనిపెట్టిన ఆయన పేరిట 355 పేటెంట్లు ఉన్నాయి. ఆవిష్కరణలతో పాటు వ్యాపారం ద్వారా నోబెల్ పెద్ద మొత్తంలో సంపద కూడబెట్టారు. తన దగ్గరున్న 90 లక్షల డాలర్ల విలువైన ఆస్తులకు సంబంధించి 1895 నవంబర్ 27న పారిస్‌లో నోబెల్ చివరి వీలునామా రాశారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్, శాంతి విభాగాల్లో విశేష కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని ఆయన తన వీలునామాలో పేర్కొన్నారు. 1901 నుంచి ఆయన పేరిట ఐదు విభాగాల్లో నోబెల్ పురస్కారాలను అందజేస్తున్నారు. 1969 నుంచి స్వీడన్ సెంట్రల్ బ్యాంక్ నోబెల్ ఫౌండేషన్‌కు అందించిన భారీ విరాళం ద్వారా ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతులను ఇస్తున్నారు. నోబెల్ శాంతి పురస్కారం మినహా మిగతా ఐదు విభాగాల్లో నోబెల్ పురస్కారాలను ఏటా ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి అయిన డిసెంబర్ 10న స్టాక్ హోంలో ప్రదానం చేస్తారు. నోబెల్ శాంతి పురస్కారాన్ని నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానం చేస్తారు.

### మెడిసిన్‌లో నోబెల్ బహుమతి విజేతలు

వైద్య రంగంలో అందించిన విశేష సేవలకుగానూ నోబెల్ బహుమతి 2025 ను మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్ మరియు షిమోన్ సకాగుచిలు 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'("పరిధీయ రోగనిరోధక సహనానికి) సంబంధించిన వారి ఆవిష్కరణలకు" అందుకున్నారు.

మన శరీరంలోకి చొరబడే హానికారక సూక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించి, రక్షించాల్సిన రోగనిరోధక వ్యవస్థ.. మన అవయవాలపైనే దాడి చేయకుండా చేసే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పై కీలక పరిశోధనలు చేసిన మేరీ ఈ బ్రన్‌కో (64), ఫ్రెడ్ రామ్స్‌డెల్ (64), సకగూచి(74)లను ఈ ఏటి వైద్య నోబెల్ వరించింది. వీరిలో బ్రన్‌కో, రామ్స్‌డెల్ అమెరికన్లు కాగా సకగూచి జపనీయుడు. బ్రన్‌కో సియాటెల్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ సిస్టమ్స్ బయాలజీ'లో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రామ్స్‌డెల్.. శాన్‌ఫ్రాన్సిస్కోలోని 'సోనోమా బయోథెరప్యూటిక్స్'లో శాస్త్రీయ సలహాదారుగా పనిచేస్తున్నారు. సకగూచీ 'ఒసాకా యూనివర్సిటీ (జపాన్)'లోని ఇమ్యూనాలజీ ఫ్రాంటియర్ రిసెర్చ్ సెంటర్ గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రైజ్‌మనీ కింద వీరికి 10.64 కోట్లు లభిస్తాయి.

### భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం

భౌతికశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి జజాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ మరియు జాన్ ఎం. మార్టినిస్‌లను వరించింది. "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" గానూ వీరిద్దరినీ నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్టు స్టాక్‌హోంలోని నోబెల్ కమిటీ వెల్లడించింది.

### రసాయన శాస్త్రంలో నోబెల్ ప్రైజ్

రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ ప్రైజ్ లభించింది. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. "లోహ-సేంద్రీయ చట్రాల అభివృద్ధి కోసం" మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంవోఎఫ్‌ల) అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినందుకుగాను జపాన్‌కు చెందిన సుసుము కిటగావా (74), ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ రాబ్సన్ (88), జోర్డాన్‌లోని ఒక పేద కుటుంబం నుంచి అమెరికాకు వలసవచ్చి ఉన్నతచదువులు చదివిన ఒమర్ మువాన్నెస్ యాఘీలను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. 1989ల్లో జరిపిన విశేష పరిశోధనలతో వీరు ముగ్గురూ ఒక కొత్త తరహా మాలిక్యులార్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేశారు. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ గురించి సులభంగా అర్థమయ్యేలా చెప్పాలంటే.. లోహ అయాన్లు (మెటల్), కర్బన సమ్మేళనాల(ఆర్గానిక్)తో వీరు ఒక జాలీ లాంటి నిర్మాణాన్ని అభివృద్ధి చేశారు. అత్యంత సూక్ష్మమైన రంధ్రాలు కలిగిన స్పాంజీ నీటిని పీల్చుకున్నట్టుగా.. వీరు తయారుచేసిన మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్ వాయువులను తన లోపలికి పీల్చేసుకుంటుంది. ఇంధన రూపంలో ఉదజని (హైడ్రోజన్) నిల్వకు.. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడానికి, ఔషధాల రవాణా, తదితర రంగాల్లో ఈ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఎడారి గాలుల నుంచి నీటిని సంగ్రహించడానికి, విషవాయువుల నిల్వకు, రసాయన ప్రతిస్పందనల ప్రేరేపణకు ఈ ఫ్రేమ్‌వర్క్స్‌ను ఉపయోగించవచ్చని నోబెల్ కమిటీ వివరించింది. ఈ ముగ్గురిలో సుసుము కిటగావా 1989లో ఎంవోఎఫ్‌ల అభివృద్ధికి కీలకమైన పోరస్ కో-ఆర్డినేషన్ పాలిమర్స్ అనే భావనను పరిచయం చేశారు. వాయువుల నిల్వకు, వాయువులను వేరుచేయడానికి వాటిని ఎలా వాడుకో వాలనేదానిపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆయన్ను మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ పితామహుడుగా పరిగణిస్తారు. రిచర్డ్ రాబ్సన్ 1990లో లోహ అయాన్లు, ఆర్గానిక్ లింకర్లను కలిపి 2డి, త్రీడీ జాలీలను నిర్మించ వచ్చని నిరూపించారు. ఆయన్ను 'నెట్‌వర్క్ కెమిస్ట్రీ పయనీర్'గా అభివర్ణిస్తారు. వీరిద్దరి పరిశోధనల ఆధారంగా 1995లో మువాన్నెస్ యాఘీ ఎంవోఎఫలను సైద్ధాంతికంగా, నిర్మాణాత్మకంగా, మరింత అధునా తనంగా అభివృద్ధి చేశారు. అందుకే ఆయన్ను ఎంవో ఎఫ్‌ల వ్యవస్థాపకుడుగా పేర్కొంటారు. సుసుము కిటగావా ప్రస్తుతం క్యోటో యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాబ్సన్ యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌లో, యాఘీ యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాలో సేవలందిస్తున్నారు.




### సాహిత్య నోబెల్

సాహిత్యంలో నోబెల్ బహుమతి 2025ను లాస్లో క్రాస్జ్నహోర్కై అందురుంటారు. "అపోకలిప్టిక్ భయానక పరిస్థితుల మధ్య, కళ యొక్క శక్తిని పునరుద్ఘాటించే అతని బలవంతపు మరియు దార్శనిక కృషికి" ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

### నోబెల్ శాంతి బహుమతి

ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో దక్కించుకున్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆమె ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమని నోబెల్ కమిటీ ప్రశంశించింది. చీకటి అలుముకున్న దేశంలో ప్రజాస్వామ్య జ్వాలను రగిలించిన వ్యక్తి అని ఆమెను కీర్తించింది. నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న వ్యక్తికి 11 మిలియన్ స్వీడిష్ క్రోనర్ (భారత కరెన్సీలో రూ.8.5 కోట్లు) నగదు బహుమతిగా ఇస్తారు.

దేశంలోని అందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటేసేలా ఆమె కృషి చేశారు. దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం తన అలుపెరగని పోరాటంతో ఆమె ఈ ఏడాది ప్రపంచాన్ని అత్యంత ఎక్కువగా ప్రభావితం చేసిన తొలి 100 మంది వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. మరోవైపు నోబెల్ శాంతి పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరాశకు లోనయ్యారు. బయటి ప్రచారం తమ కమిటీ నిర్ణయాన్ని ప్రభావితం చేయదని, సభ్యులు పూర్తి స్వతంత్రంగా వ్యవహరిస్తారని నోబెల్ కమిటీ ప్రకటించింది.

ట్రంప్‌ను అధిగమించి నోబెల్‌ను దక్కించుకున్న మచాడోపై ప్రస్తుతం విమర్శలు కూడా చెలరేగుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులతోపాటు వామపక్ష వాదులు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు ఆమెను తూర్పారబడు తున్నాయి. వెనిజులా వ్యవహారాల్లో విదేశీ శక్తుల జోక్యానికి మచాడో మద్దతు పలికారని, సొంత దేశంపై విదేశీయుల ఆంక్షలకు ఆమె వంతపాడారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆర్థిక శాస్త్ర నోబెల్

ఆర్థిక శాస్త్రంలో జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హొవిట్‌లకి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. ఆవిష్కరణలతో జరిగే ఆర్థిక ప్రగతిని ఈ శాస్త్రవేత్తలు వివరించినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది. సాంకేతిక ప్రగతి ద్వారా సాధించే సుస్థిర అభివృద్ధికి కావాల్సిన అంశాలను ఆర్థిక శాస్త్రవేత్త మోకిర్ గుర్తించారు. క్రియేటివ్ డిస్ట్రక్షన్ ద్వారా జరిగే సుస్థిర ప్రగతి సిద్ధాంతాన్ని ఇద్దరు శాస్త్రవేత్తలు అందించారు.

### నోబెల్ ప్రైజ్ - ముఖ్యాంశాలు

- నోబెల్ పురస్కారానికి ఎంపికైన అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన మలాలా యూసఫ్‌జాయ్ గుర్తింపు పొందింది. 2014లో కైలాష్ సత్యార్థితో పాటు ఆమెకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది. అప్పటికీ ఆమె వయసు 17 ఏళ్లే.
- నోబెల్ పురస్కారానికి ఎంపికైన పెద్ద వయస్కుడిగా.. జాన్ గూడెనొబర్గ్ గుర్తింపు పొందారు. 2019లో 92 ఏళ్ల వయసులో ఆయన నోబెల్ బహుమతి అందుకున్నారు.
- రెడ్ క్రాస్ సంస్థ అత్యధికంగా మూడుసార్లు నోబెల్ శాంతి పురస్కారానికి ఎంపికైంది. ఈ సంస్థను ఏర్పాటు చేసిన హెన్రీ డునంట్‌కు సైతం 1901లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.
- నోబెల్ బహుమతిని ఇతరులతో పంచుకోకుండా.. రెండుసార్లు గెలుచుకున్న ఏకైక వ్యక్తి లినస్ పాలింగ్. 1952లో కెమిస్ట్రీలో, 1962లో శాంతి విభాగంలో ఆయనకు నోబెల్ దక్కింది.
- పోలాండ్-ఫ్రాన్స్‌కు చెందిన మహిళా శాస్త్రవేత్త మేడం క్యూరీ 1903లో ఫిజిక్స్‌లో, 1911లో కెమిస్ట్రీలో నోబెల్ బహుమతిని సొంతం చేసుకున్నారు.
- అమెరికాకు చెందిన జాన్ బర్డీన్ 1956, 1972ల్లో ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి సాధించారు.
- ఎఫ్. సాంగెర్, బర్రీ షార్ప్‌లెస్ సైతం రెండు పర్యాయాలు కెమిస్ట్రీలో నోబెల్ అందుకున్నారు.

### మహాత్మా గాంధీకి ఎందుకు ఇవ్వలేదు?

బ్రిటిషర్లతో అంహిసాత్మక విధానంలో పోరాడిన మహాత్మా గాంధీ పేరును 1937, 1938, 1939, 1947, 1948ల్లో ఐదుసార్లు నామినేట్ చేసినప్పటికీ.. ఆయనకు నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించలేదు. 1948లో గాంధీ హత్యకు గురి కావడంతో.. ఆ ఏడాది నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడానికి తగిన వ్యక్తి లేరనే కారణంతో నోబెల్ శాంతి పురస్కారానికి ఎవర్నీ ఎంపిక చేయలేదు.

### నోబెల్ ప్రైజ్ విజేతలు - 2025

| కేటగిరీ | విజేతలు | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|
| మెడిసిన్ | మేరీ ఇ. బ్రుంకో , ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచి | 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'పరిశోధన |
| భౌతికశాస్త్రం | జాన్ క్లార్క్ , మిచెల్ హెచ్. డెవోరెట్ , జాన్ ఎం. మార్టినిస్ | "ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు శక్తి పరిమాణీకరణ యొక్క ఆవిష్కరణకు" |
| రసాయన శాస్త్రం | సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీ | మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి |
| సాహిత్యం | లాస్లో క్రాస్జ్నహోర్కై | అపోకలిప్టిక్ భయాలమధ్య కళ శక్తిని చాటిన రచనలు |
| శాంతి | మరియా కొరీనా మచాడో | వెనిజులలో నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించినందుకు |
| ఆర్థిక శాస్త్రం | జోయల్ మోకిర్, ఫిలిప్ అఘి యాన్, పీటర్ హొవిట్ | ఆర్థిక ప్రగతి సిద్ధాంత వివరణ |

### భారత్ నుంచి నోబెల్ ప్రైజ్ పొందినవారు

1. రవీంద్రనాథ్ ఠాగూర్ - 1913 - సాహిత్యం
2. సీవీ రామన్ - 1930 - ఫిజిక్స్
3. మదర్ థెరిస్సా - 1979 - శాంతి
4. అమర్త్యసేన్ - 1998 - ఆర్థిక శాస్త్రం
5. కైలాష్ సత్యార్థి - 2014 - శాంతి
6. హరగోబింద్ ఖొరానా - 1968 - మెడిసిన్
7. సుబ్రమణ్యన్ చంద్రశేఖర్ - 1983 - ఫిజిక్స్
8. విదియాధర్ సూరజ్‌ప్రసాద్ నైపాల్ - 2001 సాహిత్యం
9. వెంకటరామన్ రామకృష్ణన్ - 2009 - కెమిస్ట్రీ
10. అభిజిత్ బెనర్జీ - 2019 - ఎకనమిక్స్

- మలేరియాపై పరిశోధనలు చేసిన రొనాల్డ్ రాస్ (1902 - మెడిసిన్), జోసెఫ్ రుడ్యార్డ్ కిప్లింగ్ (1907 - సాహిత్యం) బ్రిటన్ పౌరులైనప్పటికీ భారత్‌లో ఉన్న సమయంలో వారికి నోబెల్ బహుమతి దక్కింది. దీంతో భారత్ నుంచి మొత్తంగా 12 మందికి నోబెల్ పురస్కారం లభించినట్లైంది. వీరిలో ఐదుగురు భారతీయులు కాగా.. ఏడుగురు భారత మూలాలున్నవారు లేదా ఇక్కడ నివసిస్తున్నవారు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చర్య తప్పదు

**ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి.. సిఐ పులి శేఖర్,ఎస్సై బాల నరసింహులు**



**తుగ్గలి ,మేజర్ న్యూస్:** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనను కచ్చితంగా పాటించాలని, ప్రమాదాలు ఎవరికీ చెప్పి రావని మన జాగ్రత్త మనమే ఉండాలని, అదే విధంగా చిన్నపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ ఇవ్వద్దని ఆలా ఇస్తే తల్లి దండ్రులపైనే కేసు నమోదు చేస్తామని పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ ఎస్సై బాల నరసింహులు హెచ్చరించారు. మంగళవారము మండల కేంద్రమైన తుగ్గలిలో గుత్తి పత్తికొండ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారుడు దానికి సంబంధించిన రికార్డులన్నీ అహనాల్లోని ఉంచు కోవాలన్నారు . ప్రతి ఒక్క వాహనదారుడు కచ్చితంగా లైసెన్సు, బండికి సంబంధించిన ఆర్ సి ఉండాలన్నారు. అదే విధంగా ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా కఠినంగా శిక్షించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రమాదాలు ఎవరికి చెప్పి రావని మనమే తగిన జాగ్రత్త పాటించాలని ఆయన వాహనదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాల నరసింహులు, పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.20వేల కోట్ల నిధులు విడుదల చేయాలి



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** వెనక బడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ20. 000వేలు కోట్లు నిధులు విడుదల చేయాలని ఎఐవైఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షులు రెడ్డి జాఫర్ పటేల్ సోమవారం పెద్దకడుబూరు మండల తహశీల్దార్ గీత ప్రియదర్శిని కి విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అలాగే వేదవతి గుండ్రేవుల ఆర్డిఎస్ కుడి కాలువ ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఓర్వకలలో ఏర్పాటు అయ్యే నూతన పరిశ్రమలలో స్థానిక యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా జిఓ తేవాలని డిమాండ్ చేస్తూఏఐవైఎఫ్ జిల్లా వ్యాప్త ఆందోళనలో భాగంగా పెద్దకడుబూరు మండల తహశీల్దార్ గీతా ప్రియదర్శిని కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు రెడ్డి జాఫర్‌ఖాన్ పటేల్, ఏఐవైఎఫ్ పెద్దకడుబూరు మండల అధ్యక్షుడు షేక్ మహమ్మద్ హుస్సేన్ ,సయ్యద్ జునెడ్ ఖాద్రీ తడితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ ప్రతి ఒక్కరూ సహకరించాలి..డాక్టర్ ఆనందరావు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** టీబీ ముక్త్ భారత్ కొరకు ప్రతి ఒక్కరు సహాయసహకారాలు అందించాలని డాక్టర్ ఆనందరావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె హెచ్‌డబ్ల్యుసి నందు టీబి ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌ను డాక్టర్ ఆనందరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి, సిబ్బంది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న టీబి ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌ను గ్రూపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గిపోవడం, 60ఏళ్ళు పైబడిన వారు, పొగ త్రాగేవారు, మద్యం సేవించేవారు, పౌష్టికాహారంలోపం ఉన్న వారికి అందరికీ టీబి గళ్ళ పరీక్షలు, ఎక్స్‌రేలు చేయించాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలోని ప్రజలకు టిబి గురించి వివరించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఎంపిహెచ్‌ఎస్ నాగరాజు, ఎంఎల్‌హెచ్‌పి సురేంద్ర, టిబి సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎం శ్యామల, సంచార చికిత్స సిబ్బంది, అశోక్, అయేషా, ఆశావర్కర్లు లక్ష్మిదేవి, సునీత, లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

## సబ్సిడీ కింద మొక్కజొన్నలు పంపిణీ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో సోమవారం పాడి రైతులకు, రైతు సోదరులకు ప్రభుత్వం సబ్సిడి కింద పంపిణీ చేసే జొన్నలు, మొక్క జొన్నలను అందజేయడం జరుగుతుందని సంబందిత అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జొన్నలు 5 కేజిలు రూ.115లు, మొక్క జొన్నలు 5 కేజీలు రూ.85లు సబ్సిడి పోను అందజేయడం జరుగుతుందన్నారు. కావున జొన్న, మొక్కజొన్నలు కావాల్సిన రైతులు వెల్దుర్తి పట్టణానికి వెళ్ళి తీసుకోవాలని కోరారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**కోసిగిమేజర్‌న్యూస్:** కోసిగిమండలంలోప్రజలు ప్రమాదకరమైన వాగులు, వంకలు వంటివాటి దగ్గరకు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయన్నారు. కార్తీకమాసం సందర్భంగా నది దగ్గరకు, వంకలు, వాగుల దగ్గరకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యం వల్ల మీ ప్రాణాలను పోగొట్టుకోవద్దని అలాగే నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న దగ్గరకు వెళ్ళవద్దని సిఐ మంజునాథ్ సూచించారు.



మాట్లాడుతున్న సిఐ

## అందరికి మంచి ఆరోగ్యం అందించడానికే వన్ హెల్త్ అప్రోచ్

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** వన్ హెల్త్ అప్రోచ్ అనేది ఒక సమగ్ర ఆరోగ్య విధానమని దీని ద్వారా మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్యం యొక్క పరస్పర అనుసంధాన్ని గుర్తించి అందరికి మంచి ఆరోగ్య ఫలితాలను అందించడానికి ఏర్పాటు చేసినదే వన్ హెల్త్ అప్రోచ్ అని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. నేషల్ మెడికల్ కౌన్సిల్, ఐసియంఆర్ సూచనల మేరకు నెలరోజులు వన్ హెల్త్ ఆరోగ్య విధానంపై కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన ర్యాలీలో సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, పశువైద్యం మరియు పర్యావరణ నిర్వహణ వంటి రంగాలలో ప్రయత్నాలను సమన్వయం చేయడం ద్వారా మహమ్మారి, జునోటిక్ వ్యాధులు, యాంటీమైక్రోబియల్ నిరోధకత వంటి ప్రమాద ఆరోగ్య ముప్పులను నివారించడానికి, అంచనా వేయడానికి ప్రతి స్పందించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ర్యాలీలో యాంటీబయాటిక్స్ వాడకం




మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు

తగ్గించాలని, మొక్కలు నాటాలని, జంతువుల కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని కోరుతూ నినాదాలు చేశారు. వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద, సిఎస్ఆర్ఎంఓ డా.పి పద్మజ, డా. వెంకట రమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, డా. శివబాల, డా. రేణుక, వన్ హెల్త్ అవేర్‌నెస్ నోడల్ ఆఫీసర్ డా. వైష్ణవి, డా. రవి నాయక్, డా. వెంకటేశ్వర్లు, డా. ప్రసన్నరాణి, కిరణ్ కుమార్, లెక్చరర్ సురేష్ కుమార్, ఇంజనీరింగ్ రాజశేఖర్, సీనియర్ రెసిడెంట్ డా.యాస్మిన్, పిజిలు డా. మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీలలో విజేతలకు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనంశెట్టిసౌజన్యంతోపతకాలు,ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేయడం జరిగింది.నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కోశాధికారి అమిదేల జనార్ధన్ అతిథులుగా పాల్గొని మొదటి పది స్థానాలు సాధించిన వారికి ట్రోఫీలు,నగదు బహుమతులు,వివిధ వయసు కేటగిరీలలో విజేతలకు పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ గెలిచినవారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవ డానికి,విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఆ విధమైన అంకిత భావం,క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి,లయన్స్ క్లబ్‌సభ్యులు మేడం చంద్రశేఖర్, టోర్నమెంట్ పర్యవేక్షకులు వెంకటరావు, గెలివి శ్రీకాంత్, సత్య సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మణికంఠ,నేషనల్ ఆర్బిటర్ సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు మాలిక్ భాషా, జస్ట్ కోచ్ శ్రీనివాసులు బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్నారు.

**నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:** ఇమామ్ హుసేని ప్రథమ స్థానం,యుగంధర్ ద్వితీయ స్థానం, రిషితా బాయ్ తృతీయ స్థానం సాధించగా, తదుపరి ఆరు స్థానాలు మన్విత్ నాయక్,జానకి రామ రాజు,మోక్షిత్ కుమార్,సాయి కార్తికేయ,శాలెం మణికుమార్,లక్ష్మీ సందీప్,హార్షిత్ వర్మ సాధించి ట్రోఫీలు నగదు బహుమతులు అందుకున్నారు.

## కార్తీక రెండవ సోమవారం కంగాటి శ్రీదేవమ్మ ప్రత్యేక పూజలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** కార్తీకమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలోని శివాలయంలో పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక దీపాలను వెలిగించారు.



**బ్రహ్మగుండేశ్వరుడికి అభిషేకాలు :** మండల కేంద్రానికి సమీపంలో వెలసిన ప్రసిద్ద శైవక్షేత్రంలో భక్తులు సోమవారం తెల్లవారుజాము నుండి కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. స్వామివారి ఆలయం ముందు ఉన్న ధ్వజస్తంభం చుట్టు మహిళా భక్తురాలు కార్తీక దీపాలు వెలిగించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీసిద్దేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు, శివ మాలదారులు స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు గావించారు.

## ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలి..వెల్దుర్తి ఎస్సై



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై ఎం.నరేష్

**వెల్దుర్తి,మేజర్‌న్యూస్‌:** గ్రామాలలోని ప్రజలు సోదరభావంతో, కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవినాన్ని గడపాలని వెల్దుర్తి ఎస్సై ఎం.నరేష్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామాన్ని సందర్శించి అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం.నరేష్ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు ఘర్షణలు, గొడవలు వంటి వాటికి దూరంగా ఉండాలని, ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవ్వరైనా ఉపేక్షించేదిలేదని, పేకాట, మట్కా, బెల్టుషాపులు వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా సహించేదిలేదని, అటువంటి వారిపై పోలీసు ట్రీట్‌మెంట్‌తో పాటు చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకు అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామళ్ళకోట గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం తగదు

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** చెమటోడ్చి, ఆరుగాలం కష్టించి పంటలను పండిస్తున్న రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం తగదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు ఆరోపించారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు సోమవారం సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలలో చేరడం సంతోషకరమన్నారు. అంతకుముందు సిపిఎం జెండాను సిఐటియు ప్యాపిలి మండల కార్యదర్శి చిన్నరహిమాన్ ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి శ్రీనివాసులు అధ్యక్షతన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి.శివరాం, రామాంజినేయులు, నక్కి శ్రీకాంత్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, జలదుర్గం రాసిపోగుల ఓబయ్య, రాసిపోగుల ప్రతాప్, యం.రమేష్, వడ్డె శీను, మహమ్మద్‌షఫీ, హుస్సేన్, ఐద్వా నాయకురాలు షేమిమ్‌బేగం, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, మహేంద్ర, కెవిపిఎస్ నాయకులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# INDIAN POLITY Fundamental Rights

**Fundamental Rights**

❍Part III (Articles 12 to 35) of the Indian Constitution

**Fundamental Rights are...**

❍ Guaranteed by the Constitution

❍ Enforceable by courts (justiciable)

❍ Protect individual liberty and promote the idea of political democracy

**Types of Fundamental Rights:**

❍ Right to Equality (14-18)
Equality before law, no discrimination, equality of opportunity

❍ Right to Freedom (19-22)
Freedom of speech,movement, life, personalliberty, protection in arrest

❍ Right Against Exploitation (23-24)
Prohibits human trafficking, forced labor, child labor

❍ Right to Freedom of Religion (25-28)
Freedom of religion, conscience, and managing religious affairs

❍ Cultural & Educational Rights (29-30)
Rights of minorities to conserve culture And run educational institutions

❍ Right to Constitutional Remedies (32)
Right to move Supreme Court for enforcement of rights (heart & soul of the Constitution - Dr.Ambedkar)

**Articles (12-35)**

**Article 12:**

❍ Definition of the State Defines "State" for Fundamental Rights:
Includes: Government, Parliament of India, State legislatures, local authorities, and other authorities under control of Govt.

**Article 13:**

❍ Laws inconsistent with Fundamental Rights Declares that any law inconsistent with Fundamental Rights is void. Introduces Judicial Review. Includes pre-Constitution and post-Constitution laws.

**Right to Equality (Articles 14-18)**

**Article 14**

❍ Equality before law and equal protection of the laws Negative concept (equality before law): No special privileges.

❍Positive concept (equal protection): Equal treatment under similar circumstances. Applicable to all persons.

**Article 15**

❍Prohibition of discrimination No discrimination on grounds of religion, race, caste, sex, place of birth.

❍ State can make special provisions for: Women and children SCs, STs, and socially/economically backward classes (SEBCs) Educational institutions (Article 15(4) & 15(5)).

**Article 16**

❍ Equality of opportunity in public employment Equal opportunity for all citizens. Allows reservation for backward classes, SC/ST.

❍ **103rd Constitutional Amendment**: EWS quota (up to 10%).

**Article 17**




❍ Abolition of Untouchability.
Untouchability is abolished and punishable by law. Enforced through the Protection of Civil Rights Act, 1955.

**Article 18**

❍ Abolition of titles.- No titles except academic and military.

❍ Foreign titles cannot be accepted without President's consent. Prevents creation of aristocracy.

**Right to Freedom (Articles 19-22)**

**Article 19**

❍ 6 Freedoms (for citizens only)
1. Freedom of speech and expression
2. Assembly
3. Association or union
4. Movement
5. Residence
6. Profession, occupation or business.

❍ Subject to reasonable restrictions in the interests of: Sovereignty, public order, morality, defamation, etc.

**Article 20 -**

❍ Protection in respect of conviction

❍ Ex-post facto law: Cannot be punished for a law that was not in force.

❍ Double jeopardy: No person can be punished twice for the same offence.

❍ Self incrimination: Cannot be forced to testify against oneself.

**Article 21**

❍ Right to life and personal liberty most interpreted article by Supre Court.

❍ Includes: dignity, livelihood, privacy (Puttaswamy case), clean environment, legal aid, speedy trial.

**Article 21A -**

❍ Right to Education Added by 86th Amendment (2002).

❍ Free and compulsory education to children aged 6-14.

**Article 22**

❍ Protection in case of arrest and detention Rights of arrested persons: Informed of grounds Right to consult lawyer Produced before magistrate within 24 hours Preventive Detention: Up to 3 months without trial (Advisory Board needed beyond that).

**Right against Exploitation (Articles 23-24)**

**Article 23**

❍ Prohibition of human trafficking and forced labour Includes beggar, bonded labour. Punishable by law.

**Article 24**

❍ Prohibition of child labour No child below 14 years to be employed in factories or mines or hazardous work.

**Right to Freedom of Religion (Articles 25-28)**

**Article 25 -**

❍ Freedom of conscience and religion Practice, propagate, and profess religion. Reasonable restrictions: public order, morality, health.

**Article 26 -**

❍ Freedom to manage religious affairs Right of religious groups to establish institutions,own property, manage affairs.

**Article 27**

❍ No taxation for promotion of religion No person shall be compelled to pay tax for religious promotion.

**Article 28**

❍ Freedom from attending religious instruction No religious instruction in government-funded educational institutions.

**Cultural and Educational Rights (Articles 29-30)**

**Article 29**

❍ Protection of interests of minorities Right to conserve language, script, and culture.

❍ No denial of admission based on religion, race, etc.

**Article 30 - Right of minorities**

❍ to establish institutions. Religious and linguistic minorities can establish and administer educational institutions.

**Right to Constitutional Remedies**

**Article 32**

❍ Right to approach Supreme Court for enforcement of writs.
Writs: Habeas Corpus, Mandamus, Certiorari, Prohibition, Quo-Warranto.

❍Called "heart and soul" by Dr. Ambedkar.

❍ Articles 33-35: Modifications, Parliament's powers

❍ Article 33 - Power to modify FRs for armed forces Parliament can restrict rights for military, police, intelligence personnel.

❍ Article 34 - Martial law provision FRs may be suspended in areas under martial law.

❍ Article 35 - Parliament's exclusive power to make laws: For implementing Articles 16(3), 33, 34, and 23.

**Special Features of Fundamental Rights:**

❍ Not absolute

❍ Subject to reasonable restrictions

❍ Justiciable Can be enforced by courts

❍ Can be suspended During Emergency (except Articles 20 & 21)

❍ Available to Some rights to all persons, others only to citizens

❍ Parliament can amend FRs but not infringe their "basic structure"

❍Fundamental Rights Available Only to Citizens of India.
Article 15,16,19,29,30.

❍Fundamental rights available to both citizens and foreigners except enemy aliens.
Articles 20, 21, 21A, 22, 23, 24, 25, 26, 27, 28.



P. Prasant
Subject Expert
Hyderabad

**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.